



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం









సంపుటి : 3 | సంచిక : 235 | మార్చ్ 12 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# రెండో భార్య వేరే,వ్యక్తితో.. పరువు పోతుందనే భయం.. భర్త మాస్టర్ ప్లాన్.. చివర్లో ట్విస్ట్!



## దానం నాగేందర్, కడియం శ్రీహరిలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలని క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్

**మన దునియా,హైదరాబాద్: మార్చి 11**

దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై తుది తీర్పు ప్రకటించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 8 మంది ఎమ్మెల్యేల తరహాలో దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు క్లీన్ చిట్బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, కూతురు కడియం క్యావ్యకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేసిన కడియం శ్రీహరి



## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడంపై స్పందించిన కేటీఆర్

**మన దునియా,హైదరాబాద్: మార్చి 11**



ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి బీఆర్ఎస్ బీఫామ్ మీద ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమే స్పీకర్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూన్నారు ఇది కేవలం ఒక తీర్పు కాదు... అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించడం తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు... సరైన సమయంలో సమాధానం చెబుతారు

## దీక్ష విరమించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

వెలుగుమట్ల బాధితులకు ప్రభుత్వం నుంచి హామీ రావడంతో దీక్ష విరమణ

సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో దీక్ష విరమించిన కవిత, విశారదన్ మహరాజ్

నిమ్మరసం ఇచ్చి విరమింపజేసిన బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్



## ఏపీలోని రైతులకు శుభవార్త. అన్నదాత సుఖీభవ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నవారి నిరిక్షణకు తెరపడింది.

ఎట్టకేలకు నిధుల విడుదలకు ముహూర్తం ఖరారు అయింది.

ఈ నెల 13న రైతుల అకౌంట్లలో వీటిని జమ చేయనుంది.

ఆ రోజే పీఎం కిసాన్ నిధులు కూడా జమ కానున్నాయి

**మన దునియా,ఆంధ్రప్రదేశ్:మార్చి 11**

ఏపీ రైతులకు గుడ్ న్యూస్.. అన్నదాత సుఖీభవ డబ్బుల విడుదలకు డేట్ ఫిక్స్.. అకౌంట్ ఏపీలోని రైతులకు కూటమి సర్కార్ భారీ శుభవార్త అందించింది. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు సాయం విడుదల చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేసింది.



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## ఇరాన్, అమెరికా యుద్ధం.. చమురు నిల్వలు విడుదల చేయాలని జపాన్ కీలక నిర్ణయం

**తమ వద్ద ఉన్న నిల్వల్లో కొంత భాగం విడుదల చేస్తామన్న జపాన్**

**మార్చి 16వ తేదీ నాటికి మార్కెట్లోకి తీసువస్తామని ప్రకటన**

**ఇంధన మార్కెట్ స్థిరీకరణకు ఉపయోగపడుతుందన్న జపాన్ ప్రధాని**




ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా యుద్ధం నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం ఎదుర్కొంటుంది. దీనితో ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జపాన్ కీలక నిర్ణయం తీసుకున్నది. తమ వద్ద ఉన్న చమురు నిల్వల్లో కొంత భాగాన్ని విడుదల చేస్తామని తెలిపింది. మార్చి 16వ తేదీ నాటికి మార్కెట్లోకి తీసుకువస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ ప్రధాని సనయే తకయిచి వెల్లడించారు.మార్చి 16 నుంచి చమురు నిల్వల్లో కొంత భాగాన్ని విడుదల చేయడం ప్రారంభిస్తామని తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల వేళ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు తమ వద్ద ఉన్న చమురు నిల్వలను విడుదల చేస్తామని అన్నారు. ప్రైవేటు రంగ సంస్థల చమురు నిల్వలను, ప్రభుత్వరంగ చమురు నిల్వలను విడుదల చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. అప్పుడు చమురు లభ్యత పెరిగి ధరల స్థిరీకరణకు దోహదపడుతుందని అన్నారు.పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో జీ7 దేశాల ఆర్థిక మంత్రులు ఆన్‌లైన్ ద్వారా సమావేశమై, ఇంధన సరఫరాల్లోని అంతరాయంపై చర్చించారు. ప్రస్తుత పరిస్థితుల్లో చమురు నిల్వలను విడుదల చేసి మద్దతుగా నిలువాలని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ జీ7 దేశాలను కోరింది. కాగా, తమ వద్ద ఉన్న చమురు నిల్వలను విడుదల చేయాలని నిర్ణయించిన తొలి జీ7 దేశం జపాన్ కావడం గమనార్హం.

## ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుంది.. నేనెప్పుడు అనుకుంటే అప్పుడే ఆగిపోతుంది: ట్రంప్

**ఇరాన్‌లో లక్ష్యాలను ఛేదించామన్న ట్రంప్**

**ఇరాన్ వద్ద ఇంకా ఏమీ మిగలలేదని వ్యాఖ్య**

**యాక్సియోస్ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు**




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. నేను ఎప్పుడు అనుకుంటే అప్పుడు యుద్ధం ఆగుతుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అన్ని లక్ష్యాలను ఛేదించామని ఆయన వెల్లడించారు. ఇరాన్ వద్ద ఇంకా ఏమీ మిగలలేదని అన్నారు. ఇరాన్‌తో త్వరలో యుద్ధం ముగుస్తుందని వ్యాఖ్యానించారు.యాక్సియోస్‌తో ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, నేను ఎప్పుడు యుద్ధం ముగియాలనుకుంటే అప్పుడే ముగుస్తుందని అన్నారు. తమ ఆపరేషన్‌లో ఇరాన్ లక్ష్యాలను అన్నింటిని ఛేదించామని అన్నారు. మరోవైపు, ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ అంతకుముందు రోజు చేసిన వ్యాఖ్యలు విరుద్ధంగా ఉన్నాయి. అవసరమైనంత వరకు, తమ లక్ష్యాలను సాధించే వరకు యుద్ధం కొనసాగుతుందని కాట్జ్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను ఇంత సమయంలో ముగించాలనే కాలపరిమితి ఏదీలేదని తెలిపారు.

## వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సంక్షోభం... కేంద్రం కీలక ప్రకటన

వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన అవసరం లేదన్న కేంద్రం

ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఆదేశం

ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చమురు దిగుమతి అవుతోందన్న కేంద్రం

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లో వంట గ్యాస్ సిలిండర్ డెలివరీ అవుతుందని తెలిపింది. ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఇప్పటికే ఆదేశించినట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్, ముడి చమురు, వంట గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన అవసరం లేదని తెలిపింది.కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఇంధన సరఫరా సజావుగా సాగేలా చూడాలని సూచించింది. దేశీయ అవసరాలకు కావాల్సిన ముడి చమురులో 75 శాతానికి పైగా హోర్ముజ్ జలసంధికి సంబంధం లేని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీలు, చీఫ్ సెక్రటరీలను ఆదేశించింది.గ్లోబల్ షిప్పింగ్ మార్గాల్లో ఆటంకాలు ఉన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు దిగుమతులు నిరంతరాయంగా అందుతున్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత్‌కు చమురు తీసుకువచ్చే అదనపు కార్గో షిప్‌లు కూడా వస్తున్నాయని వెల్లడించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్నప్పటికీ మన దేశంలో ఇంధన అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.



## ఏపీలోని రైతులకు శుభవార్త. అన్నదాత సుఖీభవ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నవారి నిరిక్షణకు తెరపడింది.

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 13వ తేదీన వీటిని రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేయనుంది. కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ పథకంతో కలిసి అన్నదాత సుఖీభవ పథకాన్ని ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోంది. పీఎం కిసాన్ నిధులతో కలిసి ఏపీ ప్రభుత్వం మరికొంత అందిస్తోంది. పీఎం కిసాన్ డబ్బులు విడుదల చేసే రోజే ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ సొమ్మును రైతులకు జమ చేస్తోంది. ఈ నెల 13వ తేదీన పీఎం కిసాన్ సొమ్మును ప్రధాని మోదీ విడుదల చేయనున్నారు. దీంతో అదే రోజు ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ డబ్బులను అందించనుంది.

అకౌంట్లోకి రూ.6 వేలు

పీఎం కిసాన్ కింద రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ కింద రూ.4 వేలు కలిపితే మొత్తం రూ.6 వేలు రైతుల అకౌంట్లలో జమ కానున్నాయి. పీఎం కిసాన్ కేంద్రం జమ చేయనుండగా.. ఏపీ ప్రభుత్వం నుంచి రూ.4 వేలు అందనున్నాయి. మార్చి 13న ఇవి రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. అస్సాంలోని గౌహతిలో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీ పీఎం కిసాన్ నిధులను విడుదల చేస్తారు. ఈ పథకం కింద ఏపీ ప్రభుత్వం ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తోంది. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు అందిస్తుండగా.. పీఎం కిసాన్ కింద రూ.6 వేలు వస్తోంది. ఇలా ప్రతీ ఏడాది మొత్తం రైతులకు రూ.20 వేలు అందుతోంది. రైతులకు పెట్టుబడి సాయంగా ఇది ఉపయోగపడుతుంది. అయితే ఫిబ్రవరిలోనే ఈ నగదును ఏపీ ప్రభుత్వం అందించాల్సి ఉండగా.. పీఎం కిసాన్ విడుదల ప్రక్రియ ఆలస్యం కావడంతో జాప్యం జరిగింది.

కుటుంబానికి ఒక్కరికీ..

కుటుంబంలో ఇద్దరి వ్యక్తి పేర్లపై పోలం ఉంటే ఒక్కరికి మాత్రమే అన్నదాత సుఖీభవ కింద అర్హత పొంద్ద అవకాశముంది. ఒకే కుటుంబంలో ఇద్దరి వ్యక్తులకు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇక ఈ పథకం కింద లబ్ధి పొందాలంటే చిన్న, సన్నకారు రైతు అయి ఉండాలి. ఎక్కువ పోలం ఉన్నవారికి పథకం వర్తించదు. ఇక ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులకు ఇవ్వరు. గ్రామ, వార్డు సచివాలయంలో ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. పట్టాదారు పాసు బుక్, బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ వంటివి అందించాల్సి ఉంటుంది.

## దీక్ష విరమించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత నిరవధిక దీక్షకు దిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వం నుంచి వెలుగుమట్ల బాధితులకు హామీ వచ్చిన నేపథ్యంలో ఆమె తన దీక్షను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విరమించారు.కవితతో పాటు ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహారాజ్ కూడా దీక్షను విరమించారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప జేశారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కవిత ఖమ్మంలో సోమవారం రాత్రి నిరవధిక దీక్షను చేపట్టారు. పోలీసులు ఆమెను అడ్డుకుని హైదరాబాద్‌కు తరలించగా, నగరంలో ఆమె దీక్షను కొనసాగించారు.వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పంపిణీ చేశారు. వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నామని అన్నారు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచి తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని కూడా ధైర్యం చెప్పారు. వెలుగుమట్ల అంశంపై ప్రభుత్వం స్పందించడంతో కవిత దీక్ష విరమించారు.దీక్ష విరమణ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తమ పోరాటం ఆగలేదని, కేవలం విరామం మాత్రమే అన్నారు. వెలుగుమట్ల బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. మన ఆందోళనలు, వెలుగుమట్ల ఆడపడుచుల నిరసనలతో ప్రభుత్వం దిగి వచ్చిందని అన్నారు.

## రెండో భార్య వేరే,వ్యక్తితో.. పరువు పోతుందనే భయం.. భర్త మాస్టర్ ప్లాన్.. చివర్లో ట్విస్ట్!

**మన దునియా,హైదరాబాద్: మార్చి11**

పెనుభూతమై ఒక వ్యక్తిని హంతకుడిగా మార్చింది. తన పరువు తీస్తోందన్న కోపంతో రెండో భార్యను, ఆమెకు సహకరిస్తున్న వ్యక్తిని అంతమొందించేందుకు ఒక వ్యాపారి వేసిన కిరాతక పన్నాగం చివరి నిమిషంలో బెడిసికొట్టింది. నగర టాస్క్ ఫోర్స్ పోలీసులు సరైన సమయంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈనాడు కథనం ప్రకారం.. ధార్వాడ్ నగర శివారు ప్రాంతానికి చెందిన ఒక ప్రముఖ వ్యాపారికి మొదటి భార్య అంటే ఎంతో ఇష్టం. అయితే, ఆమెకు తీవ్రమైన అనారోగ్యం సంభవించింది. వైద్యులు కూడా ఆమె కోలుకునే అవకాశం లేదని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో భార్య బాగోగులు చూసుకోవడానికి, ఇంటి బాధ్యతల కోసం ఆమె సొంత చెల్లెలిని ఆ వ్యాపారి రెండో వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య అనుమతితోనే ఈ వివాహం జరిగింది. కొంతకాలం వరకు వీరి సంసారం ఎంతో అన్యోన్యంగా, సాఫీగా సాగింది. కానీ, గత కొద్ది నెలలుగా రెండో భార్య ప్రవర్తనలో అనూహ్య మార్పులు వచ్చాయి. ఆమె మరొక వ్యక్తితో సన్నిహితంగా మెలుగుతున్నట్లు భర్త గమనించాడు. దీనిపై ఆమెను పలుమార్లు హెచ్చరించాడు, పద్ధతి మార్చుకోవాలని కోరాడు. అయినప్పటికీ ఆమె ప్రవర్తనలో మార్పు రాకపోగా, ఈ విషయం బంధువులు, స్నేహితుల వరకు వెళ్లింది. దీంతో సమాజంలో తన పరువు పోతోందని ఆ వ్యాపారి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. హత్యకు పక్కా ప్లాన్.. బీహార్ నుంచి తుపాకీ భార్యను, ఆమె ప్రియుడిని ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని ఆ వ్యాపారి నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం అతను ఎవరూ ఊహించని విధంగా ప్రణాళిక సిద్ధం చేశాడు. కేవలం కత్తులతో దాడి చేస్తే దొరికిపోయే అవకాశం ఉందని భావించి, అతను నేరుగా బీహార్ వెళ్ళాడు. అక్కడ అక్రమంగా విక్రయించే దేశవాళీ పిస్టోలు, బుల్లెట్లను భారీ ధర చెల్లించి కొనుగోలు చేశాడు. షూటింగ్ ప్రాక్టీస్: నగరానికి తిరిగి వచ్చిన తర్వాత, ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లి తుపాకీ కాల్చడం ప్రాక్టీస్ చేశాడు. లక్ష్యాన్ని ఖచ్చితంగా కొట్టేలా శిక్షణ పొందాడు. సుపారీ ముఠాల కోసం వేట: తను నేరుగా హత్య చేస్తే దొరికిపోయే ప్రమాదం ఉందని భావించి, ఈ పనిని పూర్తి చేయడానికి వృత్తిపరమైన హంతకులు లేదా సుపారీ ముఠాల కోసం పాత నేరస్థులను ఆశ్రయించాడు. పోలీసుల ఎంట్రీ – ప్లాన్ రివర్స్ నగర టాస్క్ ఫోర్స్ పోలీసులు పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతారు. ఈ క్రమంలోనే ఒక వ్యాపారి తుపాకీతో తిరుగుతున్నాడని, సుపారీ ముఠాల కోసం ఆరా తీస్తున్నాడనే సమాచారం పోలీసులకు అందింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు రహస్యంగా విచారణ జరిపి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను తన భార్యపై ఉన్న కోపంతోనే ఈ దారుణానికి ఒడిగట్టాలని భావించినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి దేశవాళీ పిస్టోలు, లైవ్ బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో ముగ్గురు వ్యక్తులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. సమాజానికి హెచ్చరిక ఈ ఘటన నేటి సమాజంలో పెరిగిపోతున్న క్షణికావేశాలకు అద్దం పడుతోంది. పరువు కోసం ప్రాణాలు తీయడం పరిష్కారం కాదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే జీవితం జైలు పాలవుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కుటుంబ సమస్యలు ఉన్నప్పుడు న్యాయపరంగా విడాకులు తీసుకోవడం లేదా పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలే తప్ప, ఇలాంటి నేరాలకు పాల్పడకూడదని సూచిస్తున్నారు.ప్రస్తుతం పోలీసులు ఈ కేసులో లోతైన విచారణ జరుపుతున్నారు. అక్రమ ఆయుధాలు ఎక్కడి నుండి వచ్చాయి? ఇందులో ఇంకా ఎవరి ప్రమేయం ఉంది? అనే కోణంలో ఆరా తీస్తున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మార్చ్ । గురువారం । 12 । 2026


# ఈనెల 14 నుంచి 10వ తరగతి పరీక్షలు!

**మన దునియా,హైదరాబాద్:మార్చి 11**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా మార్చి 14 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి, ఈ పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీ వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులు ముమ్మరంగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే విద్యార్థుల హాల్ టికెట్లు కూడా విడదలయ్యాయి. మీ సేవ కేంద్రాల ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 8096958096 వాట్సాప్ నంబరు ద్వారా కూడా హాల్‌టికెట్లు పొందొచ్చు. విద్యార్థులు భయపడ కుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా విద్యార్థులకు సూచించా రు. ఈ సారి రాష్ట్ర వ్యాప్తం గా మొత్తంగా 5,28,239 మంది పరీక్షలకు హాజరవు తున్నారు. వీరిలో రెగ్యుల ర్ విద్యార్థులు 5,17,727 మంది ఉన్నారు. 5,329 ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,07,573 మంది, 1,057 గురుకులాల నుంచి 60, 139 మంది, 5,288 ప్రైవే ట్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 2,50,015 మంది పరీక్షలు రాయనున్నారు.ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సులువుగా చేరుకునేం దుకు హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను కూడా ముద్రించారు. మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేస్తే రూట్ మ్యాప్ ఆటోమెటిక్‌గా ఓపెన్ అవుతుంది. పదో తరగతి పరీక్షలు జీవితంలో ఒకసారి మాత్రమే జరుగుతాయి. అందువల్ల విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి వాటిని రాయడం ద్వారా ఎక్కువ కాలం గుర్తుంటాయి. అప్పుడు పరీక్షలో సమాధానాలు చక్కగా గుర్తుపెట్టుకుని రాయడానికి అవకాశం ఉంటుందని పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. సీ సీ కెమెరాల ముందే పరీక్ష పేపర్ ఓపెన్ చేసేలా ఏర్పాట్లు చేశారు.

# డామిట్ కథ అడ్డం తిరిగింది! ఏడాది దాకా మూసీ ప్రాజెక్టుకు ఏడీబీ అప్పు రాదు!

**మన దునియా,హైదరాబాద్: మార్చి11**

తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం చిల్లిగవ్వ కూడా లేదని రోజూ చెప్పే రేవంత్ రెడ్డి, మూసీ సుందరీకరణ కోసం మాత్రం ఆఘమేఘాల మీద లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి ఉరుకులాడుతున్నాడు.ఈ పథకానికి తొలి విడతగా రూ 4100 కోట్లు ఏడీబీ (ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్) ఇస్తుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఆరు నెలలుగా డబ్బా కొట్టుకుంటోంది. ఈ డబ్బు మీద నమ్మకంతోనే వచ్చే వారం ఉగాది నాడు మూసీ ప్రాజెక్టుకు శంకుస్థాపన కోసం వడివడిగా ఏర్పాట్లు చేసుకుంటోంది రేవంత్ సర్కారు.ఇక్కడే పెద్ద చిక్కొచ్చి పడింది. అసలు ఏ డీపీఆర్ లేకుండానే, ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్, సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ వంటివి లేకుండానే, హడావిడిగా ప్రజల నుండి భూములు, ఇళ్లు లాక్కునే కార్యక్రమం మొదలుపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ విషయం మీద రోజూ మీడియాలో, సోషల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే ఏడీబీ రుణం ఏ దశలో ఉందని మీడియా వర్గాలు ఆరా తీస్తే వాళ్లు చావు కబురు చల్లగా చెప్పారట."మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు లోన్ కోసం తెలంగాణ ప్రభుత్వం మమ్మల్ని సంప్రదించిన మాట నిజం. వాళ్లు ఇంకా డీపీఆర్ తయారీ దశలోనే ఉన్నారు. ఈ ప్రాజెక్టులో మా నియమ నిబంధనలు అన్నీ వాళ్లు అనుసరించాలి. ఎన్విరాన్మెంటల్, సోషల్ ఇంపాక్ట్ స్టడీ చేయాలి. ఇవన్నీ చేశాక మాకు డీపీఆర్ ఇస్తే, దాన్ని సుమారు ఏడాది పాటు అయినా మేము పరిశీలించాకే ఈ ప్రాజెక్టుకు అప్పు ఇస్తాం" అని ఏడీబీలో సీనియర్ వాటర్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్న అలెక్సియా మిషెల్స్ చెప్పారు. సో! అదన్నమాట సంగతి. మూసీ ప్రాజెక్టు డీపీఆర్ ఇంకా రాలేదు. అది వచ్చాక ఏడీబీ వారికి సబ్మిట్ చేస్తే ఒక ఏడాది గడిచాక గానీ లోన్ రాదు. ప్రాజెక్టుకు ఎన్విరాన్మెంటల్, సోషల్ ఇంపాక్ట్ స్టడీ చేస్తే కానీ ఏడీబీ రుణం ఇవ్వదు. తెలంగాణ ప్రభుత్వం ఏమో అ రెండూ చేయమని అంటోంది. కాబట్టి రుణం రావడం అనుమానమే అని పలువురి అభిప్రాయం. ఇప్పటికే మూసీ జన్ ఆందోళన్ వంటి సంస్థలు, వివిధ పర్యావరణ ప్రేమికులు ఈ రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ మీద ఏడీబీకి అనేక విజ్ఞాపనలు పంపుతున్నారు. ఈ విధ్వంసకర ప్రాజెక్టుకు ఏడీబీ అప్పు ఇవ్వరాదని వారు కోరుతున్నారు. ఏదో ఒకటి చేసి, భూములు గుంజుకుని అమ్ముకుందాం అని చూస్తున్న రేవంత్ మాత్రం అరచేతిలో స్వర్గం చూపిస్తూ మూసీ బాధితులకు రంగుల కలలు అమ్మడానికి ప్రయత్నిస్తున్నాడు!ఆయన మాటలు నమ్మి తమ భూములు కానీ, ఇళ్లు కానీ ఎవరైనా ఇస్తే, ఆ తరువాత నష్టపరిహారం రాక, ఈ ప్రాజెక్టు ముందుకు పోక ఇరుక్కుపోవడం ఖాయం.



# అమెరికా దూకుడు.. ఇరకాటంలో ఇండియా

**మన దునియా ఇంటర్నేషనల్ డెస్క్:మార్చి11**

భారతదేశ ఆహ్వానంపై ఇటీవల అతిథిగా వచ్చివెళ్తున్న ఇరాన్ యుద్ధనౌకను ఓ అమెరికా జలాంతర్గామి మార్గమధ్యంలోనే టార్పెడోతో పేల్చి ముంచేసిన ఘటన సంచలనం సృష్టించింది. అమెరికా దూకుడు: దౌత్యపరంగా భారత్‌కు కొత్త సవాళ్లు

న్యూఢిల్లీ: అంతర్జాతీయ జలాల్లో అమెరికా ప్రదర్శిస్తున్న దూకుడు వైఖరి ఇప్పుడు భారత్‌ను ఇరకాటంలోకి నెడుతోంది. ముఖ్యంగా ఇటీవల విశాఖ తీరంలో జరిగిన 'మిలాన్-2024' నౌకాదళ విన్యాసాల అనంతరం చోటుచేసుకున్న ఓ ఘటన ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చకు దారితీస్తోంది.

ఘటన నేపథ్యం:

భారత నౌకాదళం నిర్వహించిన అంతర్జాతీయ విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళ్తున్న ఇరాన్ యుద్ధనౌక 'దేనా' ను, శ్రీలంక సమీపంలోని అంతర్జాతీయ జలాల్లో అమెరికాకు చెందిన 'షార్లెట్' అణు జలాంతర్గామి టార్పెడోతో దాడి చేసి ముంచేసింది. అతిథిగా వచ్చిన నౌకపై భారత్ పొరుగునే దాడి జరగడం రక్షణ వర్గాల్లో కలకలం రేపింది.

భారత్‌కు ఎదురవుతున్న ఇబ్బందులు:

నైతిక బాధ్యత: భారత్ ఆహ్వానం మేరకు వచ్చిన నౌకపై, భారత్‌కు అత్యంత సన్నిహిత మిత్రదేశమైన అమెరికా దాడి చేయడం దిల్లీకి ఇబ్బందికరంగా మారింది.

ద్వంద్వ సవాళ్లు: ఒకవైపు రక్షణ రంగంలో అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం, మరోవైపు చాబహార్ ఓడరేవు వంటి కీలక ప్రాజెక్టుల కోసం ఇరాన్‌తో సత్సంబంధాలు భారత్‌కు అత్యవసరం.

ప్రాంతీయ ఆధిపత్యం: హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతిని కాపాడాలని భారత్ కోరుకుంటుండగా, అమెరికా చర్యలు ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను పెంచేలా ఉన్నాయి.

ముగింపు:

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటి నుండి రష్యాతో భారత్ సంబంధాలపై అసహనంగా ఉన్న అమెరికా, ఇప్పుడు ఇరాన్ విషయంలోనూ తన దూకుడును ప్రదర్శిస్తోంది. తన సొంత ప్రయోజనాల కోసం అమెరికా తీసుకుంటున్న ఇటువంటి నిర్ణయాలు, భారత్ తన విదేశీ విధానాన్ని సమన్వయం చేసుకోవడంలో పెద్ద పరీక్షగా మారాయి.



## మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావు కన్నుమూత.

**మన దునియా,హైదరాబాద్:మార్చి11**



కేంద్ర మాజీ మంత్రి కావూరు సాంబశివరావు (82) కన్నుమూశారు. హైదరాబాద్లోని స్టార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కావూరు సాంబశివరావు బుధవారం తుదిశ్వాస విడిచారు. ఈ నెల 7న హైదరాబాద్ లోని స్వగృహంలో కావూరికి బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. వెంటిలేటర్ సాయంతో చికిత్స అందిస్తున్నామని, పరిస్థితి విషమంగా ఉందని వైద్యవర్గాలు అప్పుడే తెలిపాయి. నేడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.మచిలీపట్నం, ఏలూరు నుంచి సాంబశివరావు ఐదుసార్లు ఎంపీగా గెలిచారు. అలాగే మన్మోహన్ సింగ్ కేబినెట్లో కేంద్రమంత్రిగా పని చేశారు. 2014లో రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్‌కు కావూరు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. 1943లో ఏలూరులో జన్మించిన సాంబశివరావు, వరంగల్ ఆర్ఈసీ నుంచి ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు.

## పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

**విట్యాల సర్పంచ్ వెంకటయ్య**

**మన దునియా,రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్,విట్యాల:మార్చి 11**



ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం విట్యాల గ్రామంలో సర్పంచ్ వెంకటయ్య గారి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ ను శుభ్రపరచడం జరిగింది. మరియు క్లోరినేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధులను దరిచేరకుండా గ్రామాన్ని అభివృద్ధి పరచుకోవాలని ప్రజలను కోరారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయశ్రీ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్ , ఉప సర్పంచ్ రమేష్ , సీసీ రామచంద్రయ్య, వివోఏ మొయినుద్దీన్, వార్డ్ మెంబర్ లు కే.రాజు మహారాజ్ , శంకర్ నాయక్ , సునీత విజేందర్ , లక్ష్మీ యాదయ్య, శేఖర్ , అంగన్వాడీ కార్యకర్తలు నరసమ్మ, సుమలత , శంకరమ్మ , గ్రామ మహిళా సంఘం కార్యదర్శి లక్ష్మమ్మ. , బాలమ్మ, లక్ష్మమ్మ, బాలమణి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు..

## మొక్కా మొక్కా.. నాటేద్దాం ఎంచక్కా..

**పదవ వార్డులో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బసవేశ్వర్..**

**99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ..**

**పచ్చదనంతో షాద్ నగర్ కళకళలాడాలి మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్**

**మన దునియా,షాద్ నగర్:మార్చి 11**



మొక్కల పెంపకం ద్వారా పచ్చదనానికి ప్రాణం పోసి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బస్వం అన్నారు. పట్టణంలోని 10వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అంటే మోహన్ లు మాట్లాడుతూ పచ్చదనంతో పట్టణాన్ని కళకళలాడేలా ప్రతి వార్డులో మొక్కలు నాటి వాటిని పెంచాలని పిలుపునిచ్చారు. వార్డు ప్రజలు కూడా మొక్కలను పరిరక్షించే బాధ్యత చేపట్టాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంబంధిత వార్డ్ కౌన్సిలర్ నడికుడ శ్రావణి, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, ఆరవ వర్డ్ కౌన్సిలర్ రాజు నాయక్, 25వ వార్డు కౌన్సిలర్ పెంటయ్య, స్థానిక మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్, మున్సిపాలిటీ మెప్మా సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు..

## గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కడపులో గడ్డను ... బిడ్డ అని చెబుతూ 9 నెలలుగా ప్రభుత్వ డాక్టర్లు వైద్యం చేశారు ...

**మన దునియా,గుడివాడ:మార్చి 11**




నెలలు నిండుతున్నా.. బిడ్డలో కదలికలు లేవంటూ వైద్యులకు చెప్పిన మహిళ. కానీ.. చిరాకు పడుతూ మహిళపై వైద్యులు ఆగ్రహం ..కడుపుతీపితో 9 నెలలు వైద్యులు ఇచ్చిన మందులు వేసుకున్న మహిళ. అంగన్వాడీలోనూ టీకాలుఆఖరికి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి స్కానింగ్ చేయించుకోగా.. బిడ్డ లేదు పెరిగింది గడ్డ అని తేల్చిన ప్రవేట్ వైద్యులు ..స్కానింగ్ రిపోర్టు తీసుకెళ్లి గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల్ని ప్రశ్నించగా.. పొంతనలేని సమాధానాలు ..ప్రభుత్వ వైద్యులు పేద ప్రజలకు అందిస్తున్న నాణ్యమైన వైద్యం ... కాదు ... చెత్త వైద్యం ... అందిస్తున్నారంటూ స్థానికులు ఆగ్రహం ...

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## హోం వర్క్ చేయలేదని స్టూడెంట్స్ ను చితకబాదిన హెచ్ ఓ డి

**మన దునియా,సంగారెడ్డి జిల్లా: మార్చి11**



హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ శివారులోని రత్నపురి ఇనిస్టిట్యూట్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. హోం వర్క్ చేయలేదన్న కారణంతో 15 మంది పాలిటెక్నిక్ విద్యార్థులను హెచ్ ఓ డి శివారెడ్డి విచక్షణారహితంగా కొట్టారు. ఈ దాడిలో విద్యార్థుల కాళ్లకు గాయాలయ్యాయి.హెచ్ ఓ డి శివారెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

**మన దునియా,నల్లగొండ జిల్లా: మార్చి11**




అంతర్రాష్ట్ర దొంగ ను అరెస్ట్ చేసిన నల్గొండ వన్ టౌన్ పోలీస్: అభినందించిన ఎస్పీ..నల్లగొండ మిర్యాలగూడ రోడ్డులో ఉన్న మహాలక్ష్మి వైన్ షాప్ దొంగతనం కేసును చేదించిన వన్ టౌన్ పోలీస్…ఈ కేసులో అంతరాష్ట్ర దొంగ కుమ్మరి నర్సింహా రావు (35) ను అరెస్ట్…నిందితుడి వద్ద నుండి రూ.1,77,000 నగదు మరియు ఒక సెల్ ఫోన్ స్వాధీనం…డిసెంబర్ 7, 2025 రాత్రి మహాలక్ష్మి వైన్ షాప్ నుండి సుమారు రూ.5 లక్షలకు పైగా నగదు దొంగతనం జరిగినట్లు యజమాని ఫిర్యాదు…షాప్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించిన పోలీసులు…జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు,డీఎస్పీ కె. శివరాం రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక గాలింపు చర్యలు…ఈ రోజు ఉదయం దేవరకొండ రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు…విచారణలో నిందితుడు నల్లగొండ పట్టణంలోని మూడు వైన్ షాపుల్లో దొంగతనాలు చేసినట్లు నిర్ధారణ…గతంలో ఆంధ్రప్రదేశ్‌లో మూడు దొంగతన కేసుల్లో జైలుకు వెళ్లిన నిందితుడు..నల్లగొండ జిల్లాలో నేర రహిత జిల్లాగా తీర్చడమే లక్ష్యం తో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేను సైతం కార్యక్రమానికి అందరూ శ్రీకారం చుట్టాలి…వార్డులలో మరియు వ్యాపార సముదాయాలలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి…నల్లగొండ వన్ టౌన్ సిఐ--ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి కేసు ఛేదనలో ప్రతిభ కనబర్చిన సీఐ ఏ. రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సతీష్, లచ్చిరెడ్డి, వెంకటనారాయణ, సిబ్బంది అంజయ్య, రబ్బానీ శ్రీను లను డీఎస్పీ కె. శివరాం రెడ్డి అభినందించారు.

## చల్లని కబురు చెప్పిన తెలంగాణ వాతావరణ శాఖ.. ఈ జిల్లాల్లో వర్షాలే వర్షాలు..

**మన దునియా,హైదరాబాద్: మార్చి11**



మార్చి నెల ఆరంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం పది గంటలకే ఎండలు మండిపోతుండటంతో.. మధ్యాహ్నం వేళ జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు.వేసవి తాపం ఇప్పుడే ఇలా ఉంటే.. ముందు ముందు ఇంకెంత తీవ్రంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్న తరుణంలో.. తెలంగాణ వాతావరణ శాఖ రాష్ట్ర ప్రజలకు చల్లని కబురు అందించింది. రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుంచి త్వరలోనే విముక్తి లభించనుంది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి.ఎండల తీవ్రత తగ్గి.. పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మార్చి 14 వరకు ఎండలు ఇలాగే కొనసాగుతాయి. మార్చి 15 నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ప్రారంభమవుతాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 30-40 కి.మీ వేగంతో వీచే గాలులతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం వంటి ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది.మార్చి 16, 17 తేదీల్లో కూడా రాష్ట్రంలోని పలుచోట్ల జల్లులు కురిసే అవకాశం ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అకాల వర్షాల వల్ల ఎండల నుంచి తాత్కాలికంగా ఉపశమనం లభించినప్పటికీ.. ఉరుములు, మెరుపుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## నో స్మోకింగ్ డే




పొగ త్రాగడం మీకే హానికరం అనుకోవడం తప్పు…మీ చుట్టూ ఉన్నవారికీ అదే స్థాయిలో ప్రమాదమే.ముఖ్యంగా పాసివ్ స్మోకింగ్ వల్ల పక్కన ఉన్న పిల్లలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజా ప్రదేశాల్లో ఉన్న ఇతరులు కూడా ఆ హానికరమైన పొగను పీల్చాల్సి వస్తుంది. ఇది ఆరోగ్యానికి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది.అందుకే ప్రజా ప్రదేశాల్లో నో స్మోకింగ్ నిబంధనలు తప్పకుండా పాటిద్దాం.మనకే కాదు, మన చుట్టూ ఉన్నవారి ఆరోగ్యాన్ని కూడా కాపాడుదాం.పొగ రహిత పరిసరాలతో ఆరోగ్యకరమైన స్వచ్ఛ ఆంధ్ర కోసం మన వంతు బాధ్యత తీసుకుందాం.

# భారతదేశం ప్రపంచానికి అందించిన విజ్ఞానమే యోగ





**- కేయూ రిజిస్ట్రార్ ప్రో. రామచంద్రం**

**మన దునియా,హనుమకొండ: మార్చి11**

కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా డీన్ స్టూడెంట్ అఫైర్స్ కార్యాలయం మరియు యోగా సెంటర్ ఆధ్వర్యంలో, ఇన్నర్ వీల్ క్లబ్ సహకారంతో నిర్వహించిన 12 రోజుల యోగా శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమం నెల రోజుల పాటు వారానికి మూడు రోజులు చొప్పున నిర్వహించబడింది. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా మన భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని పేర్కొన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో విద్యార్థులు, ఉద్యోగులు ఎదుర్కొనే ఒత్తిడిని తగ్గించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. యోగా సాధన ద్వారా శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత, జీవితానికి క్రమశిక్షణ లభిస్తాయని వివరించారు.ఈ 12 రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వారు యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యానం మరియు శరీర శుద్ధి క్రియలపై ప్రాథమిక అవగాహనతో పాటు సాధనను అభ్యసించారు. ముఖ్యంగా శ్వాస నియంత్రణ పద్ధతులు, ధ్యానం వంటి అంశాలు రోజువారీ జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతగానో ఉపయోగపడతాయని శిక్షకులు సుభాష్, మొగిలయ్య లు వివరించారు.ఈ సందర్భంగా డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో మామిడాల ఇస్తారి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. విద్యతో పాటు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం కూడా ప్రతి విద్యార్థి బాధ్యత అని చెప్పారు. యోగా సాధనను దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ 12 రోజుల యోగా శిక్షణ కార్యక్రమానికి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ డా. రాధిక వ్యవహరించినట్లు తెలిపారు. కార్యక్రమం ముగింపులో శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ లు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డీన్ స్టూడెంట్ అఫైర్స్ కార్యాలయం, యోగా సెంటర్ సభ్యులు, శిక్షకులు మరియు సహకరించిన ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులను పాల్గొన్నవారు అభినందించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం అధిపతి ప్రో.స్వర్ణలత, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రో. కుంట ఐలయ్య లు, డీన్ కార్యాలయం సిబ్బంది ప్రశాంత్, నిరంజన్ రెడ్డి, దిలీప్ లు పాల్గొన్నారు.

## తెలుగులో ప్రమాణం.. తెలంగాణ కొత్త గవర్నర్ విశేషాలు ఇవే!

**మన దునియా,హైదరాబాద్: మార్చి11**



తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ నివాసం.. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ నూతన గవర్నర్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అయితే.. ఇతర గవర్నర్ల మాదిరిగా కాకుండా.. ప్రతాప్ శుక్లా.. తన ప్రమాణ పత్రాన్ని పూర్తిగా తెలుగులోనే చదవడం విశేషం.ఎవరీయన? ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన శివప్రతాప్ శుక్లా వృత్తి రీత్యా న్యాయవాది. అయితే.. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత.. ఈ వృత్తిని వదులుకున్నారు. బీజేపీ వ్యవస్థాపన నుంచి ఆయన ఆ పార్టీలోనే ఉన్నారు. 1989 నుంచి ప్రజాప్రతినిధిగా కూడా పనిచేశారు. 1989 నుంచి 2012 వరకు ఆయన గోరఖ్ పూర్ రూరల్ ఎమ్మెల్యేగా వరుస విజయాలు దక్కించుకున్నారు. రాష్ట్రంలో ఏర్పడిన తొలి బీజేపీ ప్రభుత్వంలో ఆయన మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత.. రాష్ట్ర బీజేపీ సారథ్య బాధ్యతలు కూడా నిర్వహించారు.ఇక, 2016లో రాజ్యసభకు ఎంపీగా ఎన్నికయ్యారు. 2017 సెప్టెంబరు 3 నుండి 2019 మే 30 వరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా శుక్లా పనిచేశారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినప్పటికీ.. ఆయన నిమ్న వర్గాల అభ్యున్నతి, వారి ఆర్థిక స్వావలంబనకు కృషి చేశారన్న పేరుంది. 2023 ఫిబ్రవరి 13 నుండి హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల గవర్నర్ల బదిలీ ప్రక్రియలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ నుంచి తెలంగాణకు బదిలీపై వచ్చారు. మంచివిద్యావేత్తగా, ఆలోచనా పరుడిగా.. ఆయనకు పేరుండడం గమనార్హం.

## కాకరకాయ జ్యూస్ ఆరోగ్య ప్రయోజనాలు -- పూర్తి వివరాలు..

కాకరకాయ జ్యూస్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సహజ ఔషధ పానీయం. ఇందులో చారంటిన్ అనే సమ్మేళనం ఉండి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ప్రత్యేకంగా ఉపయోగకరం. ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు.రక్తంలో షుగర్ నియంత్రణలో కాకరకాయ ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇది ఇన్సులిన్ ప్రభావాన్ని మెరుగుపరచి గ్లూకోజ్ వినియోగాన్ని పెంచుతుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్త చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే మందులు తీసుకుంటున్నవారు వైద్యుడి సలహాతో మాత్రమే తీసుకోవాలి.జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కాకరకాయలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. కాలేయ ఆరోగ్యాన్ని కాపాడి శరీర శుద్ధికి సహాయపడుతుంది.బరువు తగ్గడంలో సహాయపడుతుంది. తక్కువ క్యాలరీలు మరియు అధిక ఫైబర్ ఉండటం వల్ల ఎక్కువసేపు ఆకలి అనిపించదు. శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన డైట్‌లో భాగంగా తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయి.రక్త శుద్ధి జరుగుతుంది. కాకరకాయ జ్యూస్ శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపడంలో సహాయపడుతుంది. చర్మ సమస్యలు, మొటిమలు తగ్గించడంలో ఉపయోగపడుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో విటమిన్ జ మరియు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీర రక్షణ వ్యవస్థను బలపరుస్తాయి. ఇన్‌ఫెక్షన్లను ఎదుర్కొనే శక్తిని పెంచుతాయి.కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కాకరకాయ జ్యూస్ కాలేయాన్ని శుభ్రపరచి దాని పనితీరును మెరుగుపరుస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరంలో కొవ్వు చక్కగా ప్రాసెస్ అవుతుంది.చెడు కొలెస్ట్రాల్ (ుణూ) తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండేలా సహాయపడుతుంది. గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.ఎలా తాగాలి ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాస్ తాజా కాకరకాయ జ్యూస్ తాగడం మంచిది. చాలా చేదుగా ఉంటే కొద్దిగా నిమ్మరసం లేదా తేనె కలిపి తీసుకోవచ్చు. అధికంగా తీసుకోకుండా మితంగా వాడాలి. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవాలి.



# రీఛార్జ్ ముగిస్తే ఇన్‌కమింగ్ కాల్స్ ఎందుకు ఆపేస్తారు?

**రైట్ టు రీకాల్.. ఓటర్లకే ఆ అధికారం ఇవ్వాలి!**
**రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఎంపీ రాఘవ్ చద్దా**

**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 11**

రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఎంపీ రాఘవ్ చద్దా ఇటీవల లేవనెత్తిన అంశాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్న పన్నులు, విమానాశ్రయాల్లో ఆహార ధరలు, ప్రజాప్రతినిధుల జవాబుదారీతనంపై ఆయన సంధించిన ప్రశ్నలు ఆలోచింపజేశాయి. ఈ నేపథ్యంలో ఆయన అడిగిన ప్రశ్నలు, వాటికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయో కింద తెలియజేస్తున్నాం. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా కేంద్రాన్ని సూటిగా ప్రశ్నిస్తూ వార్తల్లో నిలిచారు. ఒక చార్టర్డ్ అకౌంటెంట్‌గా తనకున్న ఆర్థిక అవగాహనతో బడ్జెట్ లోపాలను ఎత్తిచూపడమే కాకుండా, రోజువారీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారికంగా కేంద్రం నుంచి సమాధానాలు రాబట్టారు.

**పన్నుల భారంతో మధ్యతరగతి విలవిల**

బడ్జెట్ 2026-27పై జరిగిన చర్చలో రాఘవ్ చద్దా కేంద్రంపై విమర్శనాస్త్రాలు సంధించారు. 'రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లు జరుగుతున్నా, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం ఎందుకు లేదు? జీతాలు పెరగకపోయినా ద్రవ్యోల్బణం (సుమారు 6.8%) కారణంగా కొనుగోలు శక్తి పడిపోతోంది. కనీసం లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ) పన్నును ఎత్తివేయాలి' అని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ స్పందన:**

ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందిస్తూ.. దేశ మౌలిక సదుపాయాల కల్పన (క్యాపెక్స్) కోసం నిధుల సేకరణ అవసరమని, పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా సంక్షేమ పథకాలకు మళ్లిస్తున్నామని పేర్కొంది. అయితే నేరుగా ఆదాయపు పన్ను తగ్గింపుపై స్పష్టమైన హామీ ఇవ్వలేదు.

**రైట్ టు రీకాల్.. ఓటర్లకే ఆ అధికారం ఇవ్వాలి!**

ఇటీవల రాఘవ్ చద్దా రాజ్యసభలో లేవనెత్తిన 'రైట్ టు రీకాల్' (ఎన్నికైన ప్రతినిధులు పనితీరు నచ్చకపోతే అధికారం తొలగించే హక్కు) అంశం సభ్యుల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది. 'ఎన్నికైన ప్రతినిధుల ఐదేళ్ల కాలపరిమితి ముగిసే వరకు వేచి చూడకుండా, పనితీరు సరిగ్గా లేని అభ్యర్థులను ఓటర్లే తొలగించేలా చట్టం తీసుకురావాలి' అని చద్దా కోరారు. ప్రపంచవ్యాప్తంగా 24 దేశాల్లో ఈ విధానం ఉందని గుర్తుచేశారు.

**ప్రభుత్వ స్పందన:**

ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. ప్రస్తుతం ఉన్న రాజ్యాంగ విధివిధానాల ప్రకారం దేశంలో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అమలులో ఉందని తెలిపింది. ఇటువంటి మార్పులు రాజకీయ అస్థిరతకు దారితీసే అవకాశం ఉందని ప్రాథమికంగా అభిప్రాయపడింది.

**విమానాశ్రయాల్లో ఆహార ధరలు..**

విమానాశ్రయాల్లో కనీస ఆహార ధరలు ఆకాశాన్నంటుతున్నాయని సభలో తెలిపారు. సాధారణంగా లీటర్ వాటర్ బాటిల్ రూ.20 ఉంటే..




ఎయిర్‌పోర్ట్‌ల్లో మాత్రం ఇది సుమారు రూ.100గా ఉంటుంది. ఇదే కాకుండా వివిధ ఆహార పదార్థాల ధరలు ఎయిర్‌పోర్ట్‌ల్లో అధిక ధరలుంటాయి. ఈ నేపథ్యంలో 'విమానాశ్రయాల్లో సామాన్య ప్రయాణికులకు తక్కువ ధరలో స్నాక్స్, పానీయాలు లభించే ఉడాన్ యాత్రి కేఫ్‌ల సంఖ్యను పెంచాలి. వాటిని సెక్యూరిటీ చెక్ దాటిన తర్వాత కూడా అందుబాటులో ఉంచాలి' అని కోరారు.

**ప్రభుత్వ స్పందన:**

పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని, ప్రయాణికుల సౌకర్యార్థం విమానాశ్రయాల్లో సరసమైన ధరలకు ఆహారం అందించే అవుట్‌లెట్లను పెంచే దిశగా చర్యలు చేపడతామని తెలిపింది.

**సిమ్ కార్డులు - ఇన్‌కమింగ్ కాల్స్..**

రాఘవ్ చద్దా రాజ్యసభలో టెలికాం కంపెనీల దోపిడీని ఎండగట్టారు. 'ప్రస్తుతం దేశంలోని టెలికాం కంపెనీలు ప్రీపెయిడ్ ప్లాన్ గడువు ముగిసిన వెంటనే అవుట్‌గోయింగ్ మాత్రమే కాకుండా, ఇన్‌కమింగ్ కాల్స్ కూడా నిలిపివేస్తున్నాయి. దీనివల్ల సామాన్యులు, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వలస కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. వారి వద్ద రీఛార్జ్ చేసుకునే డబ్బు లేకపోయినా తమకు వచ్చే ఫోన్ కాల్స్ కూడా అందుకోలేకపోతున్నారు. ఇది ఒక రకమైన దోపిడీ కాదా?' అని ప్రశ్నించారు. బ్యాంకింగ్, రేషన్, ప్రభుత్వ పథకాలు.. ఓటీపీ ద్వారా ఫోన్ నంబర్‌కే లింక్ అయి ఉన్న తరుణంలో ఇన్‌కమింగ్ ఆపేయడం వల్ల సామాన్యులు ప్రాథమిక హక్కులను కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం, ట్రాయ్ స్పందన:**

డేటా (ఇంటర్నెట్) అవసరం లేని వినియోగదారుల కోసం కేవలం వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉండే చౌకైన ప్లాన్లను తీసుకురావాలని కంపెనీలను ఆదేశించింది. గతంలో ఉన్న 90 రోజుల పరిమితిని సడలించి వినియోగదారులు ఏకకాలంలో 365 రోజుల (ఒక ఏడాది) వరకు వాలిడిటీని పొందేలా స్పెషల్ టారిఫ్ వోచర్స్ తీసుకురావాలని ఆదేశాలు జారీ అయ్యాయి. రాఘవ్ చద్దా లేవనెత్తిన ప్రశ్నలు కేవలం రాజకీయ కోణం నుంచి కాకుండా సామాన్యుడి ఆర్థిక, సామాజిక ప్రయోజనాల చుట్టూ ఉండడం విశేషం. ముఖ్యంగా పన్నుల సంస్కరణలు, వర్కర్ల రక్షణపై ఆయన అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం రాతపూర్వక సమాధానాలు భవిష్యత్తు విధాన నిర్ణయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది....

# కేరళ హైకోర్టులో యుడిఎఫ్‌కు పెద్ద దెబ్బ !

**ఆ సందేశాలు డేటా ఉల్లంఘన కిందకు రావని స్పష్టీకరణ**
**గోప్యతా ఉల్లంఘన పేరుతోయుడిఎఫ్ పిటిషన్‌ను తోసిపుచ్చిన న్యాయస్థానం**
**సమర్ధవంతమైన పాలనలో భాగమేనంటూ కోర్టు వ్యాఖ్యలు**

**మన దునియా,తిరువనంతపురం: మార్చి 11**

తిరువనంతపురం ప్రతిపక్ష నేత వి.డి.సతీశన్, సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాల నేతృత్వంలోని ప్రతిపక్షాలకు కేరళ హైకోర్టు తాజా చర్యతో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. స్పార్క్ (సర్వీస్ పేరోల్ అడ్మినిస్ట్రేటివ్ రిపాజిటరీ ఫర్ కేరళ) నుండి తీసుకున్న ఫోన్ నెంబర్లకు పెద్ద మొత్తంలో సందేశాలు పంపడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయమూర్తుల గోప్యతను ప్రభుత్వం ఉల్లంఘిస్తోందంటూ ప్రతిపక్షాలు దాఖలు చేసిన పిటిషన్‌ను కేరళ హైకోర్టు తోసిపుచ్చింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టు వ్యాఖ్యలు చేస్తుందని వారు భావించగా, కోర్టు అందుకు భిన్నంగా స్పందించింది. సుపరిపాలనలో భాగంగానే ఈ సందేశాలు పంపుతున్నారని వ్యాఖ్యానించింది. ప్రతిపక్షానికి కోర్టు నుండి ఎదురవుతున్న వరుస ఎదురు దెబ్బల్లో ఇది తాజాది, అత్యంత తీవ్రమైనది కూడా. జస్టిస్ బెచూ కురియన్ థామస్ బహిరంగ కోర్టులో ఈ విషయాన్ని ప్రకటించారు. "సామాజిక సంక్షేమ ప్రభుత్వంలో సుపరిపాలనతో సహా చట్టబద్ధమైన ప్రయోజనాల కోసం, సేకరించిన డేటాను గోప్యతా చట్టాలను ఉల్లంఘించకుండా వినియోగించుకోవచ్చు. కెఎస్ఐటిఎం కేరళ ప్రభుత్వంలో భాగమైనందున, తమ వద్దనున్న డేటాను ఉపయోగించి కెఎస్ఐటిఎం పేరుతో నమోదైన వాట్సాప్ ఖాతా ద్వారా అ సందేశాలు పంపుతున్నారు. ఆ సందేశాల స్వభావం ఎలాంటి చట్టవిరుద్ధమైన ప్రయోజనాలకు ఉద్దేశించి కాదు.. ఆ డేటాను చట్టబద్ధమైన ప్రయోజనాలకే ఉపయోగిస్తారా లేదా అనే ప్రశ్న తలెత్తుతోంది. ..ఏ డేటా కూడా ముఖ్యమంత్రి కార్యాలయానికి బదిలీ అయినట్లుగా ఎలాంటి సమాచారం సూచించడం లేదని... లేదా, ముఖ్యమంత్రి లేదా ఆయన కార్యాలయం ఈ డేటాను ఉపయోగించి ఏ చర్యలైనా తీసుకున్నారని నిర్ధారించేలా ఎటువంటి వివరాలు అందుబాటులో కూడా లేవు.. అందువల్ల ఈ రిట్ పిటిషన్ విచారణకు అర్హమైనది కాదు." అని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవస్థ -- డిఎతో సహా ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలను తెలియచేసే వ్యవస్థ -ద్వారా పంపే ఫోన్ సందేశాలకు సంబంధించి డేటా ఉల్లంఘన జరిగిందంటున్న పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఇందులో ఎలాంటి చట్ట విరుద్ధత లేదా డేటా ఉల్లంఘన లేదని కోర్టు నిర్ధారించింది. పైగా, ఇటువంటి చర్యలు సమర్ధవంతమైన పాలనా నిర్వహణలో భాగమని వ్యాఖ్యలు చేసింది. ఏళ్ల తరబడి ప్రజల ఫోన్లకు ప్రధాని నరేంద్ర మోడీ తరచుగా సందేశాలు పంపుతున్న అంశం ఇక్కడ గమనించాల్సి వుంది. ఉమెన్ చాందీ ప్రభుత్వ హయాంలో, ప్రైవేటు కంపెనీ ద్వారా ప్రజల ఫోన్లకు సందేశాలు పంపేవారు. ఆ సమయంలో యుడిఎఫ్ కానీ, ఈ మీడియా సంస్థలు గానీ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం ఆసక్తికరమైన అంశం.

దయనీయ స్థితిలో ప్రతిపక్షం

గత పదేళ్లుగా తప్పుడు ఆరోపణలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ప్రతి సందర్భంలోనూ ఎదురుదెబ్బలు తింటూ ప్రతిపక్షం దయనీయ స్థితిలో ఉంది. ఎఐ కెమెరాస్, స్ప్రింక్లర్, కె-ఫాన్, పిపిఇ కిట్స్, నవకేరళ సదాస్‌లతో సహా ప్రభుత్వం చేపట్టిన పలు ప్రముఖ ప్రాజెక్టులన్నింటినీ స్తంభింపజేయాలనే ఉద్దేశంతో కొన్ని మీడియా సంస్థలు, ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ కేసులన్నింటిలోనూ వాటికి ఎదురు దెబ్బలు తగిలాయి. ఒకానొక దశలో, "ప్రజా ప్రయోజనాల కోసమా" లేక ప్రచార ప్రయోజనాల కోసమా" అని స్వయంగా ప్రతిపక్ష నేతను కోర్టు ప్రశ్నించింది.




## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ ఎస్.విజయ్ కుమార్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) :మార్చ్ 11**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఈనెల 14 నుంచి జరుగునున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు  ఎంఈఓ ఎన్. విజయకుమార్ బుధవారం మధ్యాహ్నం తెలిపారు. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది ఆయన చెప్పారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్ష కేంద్రంలో 191 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సెంటర్ కు చీఫ్ సూపర్డెంటుగా డి. చిన్నయ్య,డిపార్ట్మెంటల్ ఆఫీసరుగా జి.ఓంప్రకాష్ వ్యవహరిస్తారని ఆయన చెప్పారు. మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా,చీఫ్ సూపర్డెంటుగా గొల్ల రామన్న, డిపార్ట్మెంటల్ ఆఫీసరుగా ఆర్.తులసిపతి, స్థానిక లిటిల్ హాన్స్ ఉన్నత పాఠశాలలో 260 పరీక్షలు రాయనుండగా, చీఫ్ సూపర్డెంటుగా బి. చిన్ననర్సయ్య, డిపార్ట్మెంటల్ అధికారిగా ఎ.నరేందర్ లను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ మూడు పరీక్ష కేంద్రాలలో 30 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు, పరీక్షల కేంద్రాలలో మౌలిక వసతులైన, డెస్క్ బెంచీలు, ఫ్యాన్లు, తగునీటి సౌకర్యంతో పాటు వైద్య సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

## గ్యాస్ బుకింగ్ పేరుతో మోసాలు.. జాగ్రత్త..!

**మన దునియా,హైదరాబాద్: మార్చి 11**



వంట గ్యాస్ సిలిండర్ల కొరత ఉందన్న ఆందోళనను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని.. గ్యాస్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో వెతికే అమాయకులే లక్ష్యంగా కొత్త తరహా మోసాలకు తెరతీశారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రజలను అలర్ట్ చేశారు. తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామంటూ, అదనపు సిలిండర్లు ఇస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో నకిలీ ప్రకటనలు ఇస్తూ బురిడీ కొట్టిస్తున్నారని.. వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా ఫేక్ వెబ్‌సైట్ లింకులను పంపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అప్రమత్తం చేశారు. ముఖ్యంగా, ఆన్‌లైన్‌లో ముందుగా డబ్బులు చెల్లిస్తే గ్యారెంటీగా, అత్యవసరంగా గ్యాస్ సరఫరా చేస్తామని నమ్మబలికే సందేశాలు వస్తే అవి కచ్చితంగా సైబర్ మోసాలేనని ప్రజలు గ్రహించాలన్నారు. ఇలాంటి అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదని సూచించారు. సిలిండర్ బుకింగ్ లేదా ఆన్‌లైన్ చెల్లింపుల కోసం గ్యాస్ కంపెనీల అధికారిక వెబ్‌సైట్లను లేదా అధీకృత గ్యాస్ ఏజెన్సీలను మాత్రమే ఆశ్రయించాలన్నారు. ఆకర్షణీయమైన ఆఫర్లు చూసి గుర్తుతెలియని వ్యక్తులకు మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని సూచించారు. నకిలీ వెబ్‌సైట్లలో వివరాలు నమోదు చేయడం ద్వారా మీ వ్యక్తిగత, ఆర్థిక సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని అప్రమత్తం చేశారు. ఒకవేళ ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాలకు గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కి కాల్ చేయాలి. లేదా https://cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు...

## సర్పంచ్ వర్సెస్ పోలీస్.. మధ్యలో బీఆర్ఎస్

**మన దునియా,భద్రాద్రి:మార్చి11**

భద్రాద్రిలో ఇసుక వివాదం తారాస్థాయికి చేరింది. "సర్పంచ్ అయితే నాకేంటి..?" అంటూ పట్టణ సీఐ నాగరాజు తనతో దురుసుగా మాట్లాడారని సర్పంచ్ పూనెం కృష్ణదొర సీఐ పై ఏఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల ప్రమేయంతోనే ఇసుక వ్యాపారం నడుస్తుందని బీఆర్ఎస్ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు. పేదోడు ఇల్లు కట్టుకుందామంటే దొరకని ఇసుక, అభివృద్ధి పనులకు ఎలా దొరుకుతుందని ప్రశ్నించారు. అభివృద్ధి పనుల పేరుతో ఇసుక బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుందని ఆరోపించారు.

అసలేం జరిగిందంటే...

పట్టణంలో ఏ ప్రభుత్వ శాఖ అభివృద్ధి పనులు చేపట్టాలన్నా తహసీల్దార్ అనుమతి తీసుకుని ఇసుక తరలించాల్సి ఉంటుంది. ఇదే విధంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టే సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులకు ఇసుక అవసరం కావడంతో గ్రామ పంచాయతీ అధికారులు తహసీల్దార్ అనుమతి తీసుకుని ఇసుకను తరలిస్తున్నారు. అయితే మంగళవారం పోలీసులు ఇసుక ట్రాక్టర్లను ఆపారు. దీంతో ఇసుకను పంచాయతీ అభివృద్ధి పనులకు తరలిస్తున్నామని, తమ వద్ద అనుమతులు ఉన్నాయని సర్పంచ్ సీఐకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. కానీ సీఐ పట్టించుకోకుండా "సర్పంచ్ అయితే ఏంటి..?" అనే ధోరణిలో, ఒక ఆదివాసి ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా దురుసుగా మాట్లాడారని సర్పంచ్ ఆరోపించారు. దీంతో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎస్పీకి ఫిర్యాదు చేశారు. సీఐ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై బీఆర్ఎస్ పార్టీ స్పందిస్తూ, కాంగ్రెస్ నాయకులు ఇసుక వ్యాపారం చేస్తున్నారని, పేద ప్రజలకు ఇసుక అందకుండా చేస్తున్నారని విమర్శలు గుప్పించింది. దీంతో భద్రాద్రిలో ఇసుక వివాదం రాజకీయ దుమారం రేపుతోంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## స్పా ముసుగులో వ్యభిచార గృహం.. ముగ్గురిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

మన దునియా,హైదరాబాద్,కూకట్‌పల్లి:మార్చి 11



హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఒక స్పా సెంటర్‌పై పోలీసులు పంజా విసిరారు.వెల్నెస్ మరియు స్పా పేరుతో వ్యభిచార దందా నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో, సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వింగ్ మరియు స్థానిక పోలీసులు ఉమ్మడిగా ఈ దాడులు నిర్వహించారు.దివ్య అనే మహిళ భాగ్యనగర్ కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని 'చాంప్ స్పా సెంటర్' పేరుతో గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్టు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్, కూకట్‌పల్లి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు.ఆన్లైన్‌లో కస్టమర్లను బుకింగ్ చేసుకుని స్పా సెంటర్‌లో యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. దాడిలో పది మంది యువతులు పట్టుబడగా. దివ్యతో పాటు సంగీత, ప్రకాశ్ అనే ఇద్దరు వ్యభిచార గృహం నిర్వహించేందుకు మద్దతు ఇస్తున్నట్టు గుర్తించి వారిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కె.వి. సుబ్బారావు తెలిపారు.

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై చీటింగ్ కేసు:చర్చి ట్రస్ట్ పేరుతో రూ. 25 లక్షల మోసం!

మన దునియా,ఆంధ్రప్రదేశ్:మార్చి 11



చర్చి ట్రస్ట్ రెన్యువల్ కోసం రూ. 25 లక్షలు తీసుకున్న నందిగం సురేశ్ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే బెదిరించారంటూ ట్రస్ట్ సభ్యుడి ఫిర్యాదు కేసు నమోదు చేసిన విజయవాడ, సూర్యారావుపేట పోలీసులుకేసు వివరాల్లోకి వెళితే, కాకినాడకు చెందిన సీబీఎన్సీ చర్చి ట్రస్ట్ సభ్యులు, దాని రెన్యువల్ కోసం 2021లో అప్పటి ఎంపీ నందిగం సురేశ్‌ను ఆశ్రయించారు. ఈ పని పూర్తి చేయడానికి సురేశ్ రూ. 25 లక్షలు డిమాండ్ చేశారని, ఆ మేరకు ఉద్దండరాయునిపాలెంలోని ఆయన నివాసంలో నగదు అందజేసినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, ఏళ్లు గడుస్తున్నా పని పూర్తి కాకపోవడంతో పాటు, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే ఆయన తమను బెదిరింపులకు గురిచేశారని ట్రస్ట్ సభ్యుడు ఆరోపించారు.బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన సూర్యారావుపేట పోలీసులు, మాజీ ఎంపీపై సెక్షన్ 318(4) (చీటింగ్), 351(2) (నేరపూరిత బెదిరింపు) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే అమరావతి భూముల వ్యవహారం, గతంలో జరిగిన దాడుల కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొని, జైలు నుంచి విడుదలైన నందిగం సురేశ్‌కు, ఈ తాజా చీటింగ్ కేసు రూపంలో కొత్త తలనొప్పి మొదలైంది.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంక్షేమ భవన్ ఆధ్వర్యంలో దళిత కౌన్సిలర్లకు ఘన సన్మానం

మన దునియా,సూర్యాపేట: మార్చి11

సూర్యాపేట: సూర్యాపేట పట్టణ అభివృద్ధిలో దళిత కౌన్సిలర్ లు భాగస్వాములు కావాలని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని దళిత నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, వల్లపట్ల దయానంద్, గుద్దేటి ఎల్లయ్య మాదిగ ఎర్ర వీరస్వామి మాదిగ, యాతాకుల రాజన్న మాదిగ, కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంక్షేమ భవన్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన దళిత కౌన్సిలర్ లు మూడో వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు, ఏడో వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్, 19 వార్డు కౌన్సిలర్ పిడమర్తి కీర్తి,28 వార్డు కౌన్సిలర్ సంద్రపాటి విజయకుమార్, 35 వార్డ్ కౌన్సిలర్ జ్యోతి శ్రీ విద్య కరుణాకర్, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ పోతరాజు ఇందు శ్రీ అనిల్ శ్రీ,23వ వార్డు కౌన్సిలర్ వల్దాసు లక్ష్మీ రెబల్ శ్రీనివాస్, లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు పాటుపడతామని, గెలిపించిన వివిధ వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ మోహన్, ఇరుగు కోటీశ్వరి, సిహెచ్ రామన్న హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు వార్డు లలో అందరూ సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని, ప్రజలను చైతన్యవంతులు చేయాలని తెలిపారు. మాదిగ ఉద్యోగుల సంఘం నాయకుడు దున్న శ్యామ్, చింత జాన్ విల్సన్, దళిత నాయకులు బొజ్జ సైదులు మాదిగ, బరపటి ప్రభాకర్, నవిలే ఉపేందర్, మున్సిపాలిటీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఎద్దడి కలగకుండా చూడాలి.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలి.**
**నర్సరీలలో మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

మన దునియా,ములుగు జిల్లా: మార్చి11



ప్రజలకు వేసవికాలం దృష్ట్యా త్రాగు నీటి ఎద్దడి కలగకుండా చూడాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు చర్యలు తీసుకోవాలని, నర్సరీ లలో మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సంపత్ రావు, డి ఆర్ డి ఓ, డి పి ఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ, హౌసింగ్ పి డి లతో కలిసి త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకం పై వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరు నాగారం మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సంపత్ రావు, డి ఆర్ డి ఓ, డి పి ఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ లతో కలిసి త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకం పై తాడ్వాయి, గోవిందరావు పేట, వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వేరు వేరు గా సమీక్షించిన సందర్భాల్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, చేతి పంపులు, పైప్‌లైన్ల మరమ్మతులను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని స్లాబ్ లెవెల్ పూర్తయిన ఇళ్లను గృహప్రవేశ కార్యక్రమానికి సిద్ధం చేసే విధంగా లబ్ధిదారులతో మాట్లాడాలన్నారు. రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండేలా నర్సరీలలో మొక్కలను పెంచాలని, మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోస్తూ, అవి ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి నర్సరీలో గ్రీనరీ పెంపొందించేలా ప్రత్యేక సంరక్షణ చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ నెల 12వ తేదీ గురువారం రోజు ఇంచేర్ల ఏం ఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రజా ప్రతినిధులకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు ఆయా గ్రామాల కార్యదర్శులు సమాచారం అందించి ప్రజా ప్రతినిధులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. 99 రోజుల ప్రణాళిక పై శాఖల వారిగా పిపిటి ప్రజెంటేషన్ ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల పాత్ర పై కూలకుశంగా వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈలు, ఏ ఈ లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, హౌసింగ్ ఏ ఈ లు, పంచాయతీ సెక్రటరీలు, ఈ డి ఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ.





**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

మన దునియా,ములుగు జిల్లా: మార్చి11

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 12వ తేదీ (గురువారం) ములుగు మండలం ఇంచర్ల లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవుతున్నారని ఆయన తెలిపారు.కాగా ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

## రిపోర్టర్లను జర్నలిస్టులను బెదిరించే అధికారం కౌటల మండల రెవెన్యూ అధికారులకు అ.ధికారం ఇచ్చింది ఎవరు అ ఆర్డర్ కాపీని చూపెడతారా మిరు చట్టం ఎవరికి చుట్టం కాదు

మన దునియా,కౌటాల:మార్చి11

కౌటాల మండల రెవెన్యూ కార్యాలయంలో కొంతమంది ఉన్నతాధికారుల వ్యవహార శైలిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయం వద్ద ఒక రిపోర్టర్ న్యూస్ కవరేజ్ కోసం ఆ ఆఫీసుకు సంబంధించిన ఫోటోలు తీస్తున్న ఒక రిపోర్టర్‌ను కౌటాల పోలీస్ స్టేషన్‌లో మీపై కేసులు పెడతామని ఇద్దరు ఉన్నతాధికారులు బెదిరించినట్లు సమాచారం. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టం అందరికీ సమానమనే విషయం మరిచిపోయి ఇలా బెదిరింపులకు పాల్పడటం సరైంది కాదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇక ఆర్టీఐ దరఖాస్తుదారులకు సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుడు వివరాలు అందిస్తున్నా డిప్యూటీ తాసిల్దార్ హరిలాల్ . మండల రెవెన్యూ కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి హరిలాల్ సహా కొంతమంది అధికారులు రిపోర్టర్ల మీద కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలుస్తోంది. ఈ ఘటనపై పై స్థాయి అధికారులు స్పందించి నిజానిజాలు వెల్లడించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ రిపోర్టర్ రైతులు డిమాండ్ చేస్తున్నారు



# ఘనంగా ములుగు జిల్లా క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ.





**మన దునియా,ములుగు జిల్లా: మార్చి11**

ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుసేని ముజీబ్. టీఎన్జీవోస్ భవనం నాంపల్లి, హైదరాబాదు నందు ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు అధ్యక్షతన రాష్ట్ర జేఏసీ చైర్మన్ మరియు టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఎం. హుసేని (ముజీబ్) చేతుల మీదుగా ములుగు జిల్లా 2026 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ త్వరలోనే ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని త్వరలోనే టీఎన్జీవోస్ 80 వసంతాల కార్యక్రమం పెద్ద ఎత్తున హైదరాబాదులో సీఎం ముఖ్యఅతిథిగా నిర్వహిస్తామని మంచి ఫిట్మెంట్ తో పిఆర్సినీ పొందుతామని తెలిపారు. ప్రభుత్వంతో సానుకూల చర్చలు జరుపుతూనే ఇప్పటివరకు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగుల ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకురావాలని వాటిని త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. డైరీ ఆవిష్కరణ అనంతరం ములుగు జిల్లా సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ పెండింగ్ డి ఏ లు మరియు పిఆర్సి ని సాధించాలని 317 జీవో బాధితులను ఉపశమనం కలిగించాలని ఈహెచ్ఎస్ పథకం అమలకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ గారు అతిథులుగా పాల్గొన్నారు. ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య అసోసియేట్ అధ్యక్షులు వి ఉదయ్ కుమార్ రెడ్డి కోశాధికారి అంబి కుమారస్వామి వైస్ ప్రెసిడెంట్ం, ప్రదీప్, సరిత, మహేందర్, శ్రీవాణి, జిసింత కవిత రమాదేవి అనూష, అశోక్, అనిల్, నరేష్, హరికృష్ణ, హరిప్రసాద్, రంజిత్, రాంగోపాల్, హేమంత్, నాలుగవ తరగతి ఉద్యోగుల అధ్యక్షులు గుగులోతు రమేష్, శ్రీకాంత్, మహేందర్, పూర్ణ చందర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# పాక్‌ను చిత్తుగా ఓడించిన బంగ్లాదేశ్




**తొలి వన్డేలో పాక్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసి బంగ్లా**

**ఐదు వికెట్లతో పాక్‌ను దెబ్బతీసిన బంగ్లా పేసర్ నహిద్ రాణా**

**దూకుడైన హాఫ్ సెంచరీతో చెలరేగిన తన్జిమ్ హసన్ తమీమ్**

**ఇంకా 209 బంతులు మిగిలి ఉండగానే గెలిచిన బంగ్లాదేశ్**

ఢాకా వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. పాక్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసి సిరీస్‌లో శుభారంభం చేసింది. బౌలింగ్‌లో యువ పేసర్ నహిద్ రాణా, బ్యాటింగ్‌లో ఓపెనర్ తన్జిమ్ హసన్ తమీమ్ అద్భుతంగా రాణించి బంగ్లాకు సునాయాస విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లాదేశ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై నహిద్ రాణా తన పేస్‌తో పాక్ బ్యాటర్లను బెంబేలెత్తించాడు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఐదు వికెట్ల ప్రదర్శనతో పాక్ పతనాన్ని శాసించాడు. దీంతో పాకిస్థాన్ జట్టు కేవలం 30.4 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. అనంతరం 115 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ ఓపెనర్ తన్జిమ్ హసన్ తమీమ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. పాక్ బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 42 బంతుల్లోనే 67 పరుగులు చేసి మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. దీంతో బంగ్లాదేశ్ ఇంకా 209 బంతులు మిగిలి ఉండగానే కేవలం రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పాకిస్థాన్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది, మహమ్మద్ వసీమ్ చెరో వికెట్ పడగొట్టారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన :: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.


**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:మార్చి11**



మహబూబాబాద్ పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, ఆకస్మికంగా తనిఖీ చేశారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, అందులో భాగంగా గత రెండు మూడు రోజుల నుండి జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో ఫైళ్ల క్లియరెన్స్, సానిటేషన్, కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది, జిల్లా కలెక్టర్ తమ పర్యటనలో భాగంగా మున్సిపల్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి ఫైళ్లను వెంటనే క్లియరెన్స్ చేయాలని, అనవసరమైన స్క్రాప్ ను వెంటనే ఖండం చేయాలని, సూచించారు,సుమారు గంటన్నరకు పైగా కార్యాలయంలో ఆమె తనిఖీలు నిర్వహించి స్వయంగా ఫైళ్లను పరిశీలించారు, వివిధ పనుల దరఖాస్తుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, వారి సమస్యలను సావధానంగా పరిశీలించి వారికి తగిన విధంగా పరిష్కారం చూపాలని తెలిపారు, మున్సిపల్ పరిధిలో అంతర్గత ఫైళ్ల క్లియరెన్స్, అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని, నగర పరిధిలో ఉన్నటువంటి కాలనీలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని, సానిటేషన్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, ఆదేశించారు, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలు, ప్రాంతాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# హైదరాబాద్ పీజీ హాస్టళ్లలో వడ, పూరీ, దోశ బంద్

**మన దునియా హైదరాబాద్: మార్చి11**


NOTICE

IT CORRIDOR HOSTEL ASSOCIATION

*Indira Nagar, Opp UCO Bank, Gachibowli, Hyderabad – 32*

*IMPORTANT NOTICE*

Dear Residents,

Due to the ongoing international situation involving the US, Israel, and Iran, there is a possibility of a temporary gas cylinder shortage. To manage the available supply efficiently, the IT Corridor Hostel Association has advised all hostels to reduce gas consumption until the situation improves.

- Breakfast items requiring higher gas consumption such as chapathi, dosa, puri, etc., may be avoided.
- Depending on availability, some curries and additional food items may be temporarily stopped.
- Only basic meals like rice and simple dishes will be served during this period.
- Self-cooking facilities may be temporarily suspended.

We kindly request all residents to cooperate and support these measures until the gas supply situation returns to normal.

Thank you for your understanding.

Management

హైదరాబాద్: నగరంలోని పీజీ హాస్టళ్లలో గ్యాస్ కొరత ప్రభావం కనిపిస్తోంది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా హాస్టల్ నిర్వాహకులు మెనూలో కోత పెడుతున్నారు. దీంతో వడ, పూరీ, దోశ వంటి టిఫిన్ పదార్థాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ, బియ్యంతో చేసే ఆహార పదార్థాలను మాత్రమే అందిస్తున్నారు.ప్రత్యేకంగా ఐటీ కారిడార్ ప్రాంతాలైన గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ ప్రాంతాల్లో వందలాది పీజీ హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో పది లక్షల మందికి పైగా ఐటీ ఉద్యోగులు నివసిస్తున్నట్లు అంచనా.కమర్షియల్ గ్యాస్ కొరత కారణంగా హాస్టళ్లలో వంట మెనూను మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరు వ్యాపారులు కమర్షియల్ సిలిండర్లను నిల్వచేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా అమెరికా--ఇరాన్ మధ్య ఉద్రిక్తతల ప్రభావంతో ఇంధన సరఫరాపై కూడా ప్రభావం పడుతున్నట్లు సమాచారం.

# టీ20 ప్రపంచ కప్... భారత్ సహా ఏ జట్టుకు ఎంత ప్రైజ్ మనీ వచ్చిందంటే?

**టైటిల్ సాధించిన టీమిండియాకు రూ.24.25 కోట్లు**

**రన్నరప్ న్యూజిలాండ్‌కు రూ.13.08 కోట్లు**

**సూపర్ 8లో నిష్క్రమించిన పాకిస్థాన్‌కు రూ.4.80 కోట్లు**

టీ20 ప్రపంచకప్ విజేతగా టీమిండియా వరుసగా రెండో నిలిచింది. 2007లో టైటిల్ సాధించిన భారత జట్టు 2024, 2026లో కూడా గెలుచుకుని మొత్తంగా మూడుసార్లు కప్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ క్రమంలో టైటిల్ సాధించిన టీమిండియాతో పాటు ఏ జట్టుకు ఎంత ప్రైజ్ మనీ అందుతుందో తెలుసా? ఐసీసీ టోర్నీ ప్రైజ్ మనీ రూ.103 కోట్లకు సంబంధించిన పంపిణీ వివరాలను వెల్లడించింది.విజేతగా నిలిచిన టీమిండియాకు రూ.24.25 కోట్లు, రన్నరప్ న్యూజిలాండ్‌కు రూ.13.08 కోట్లు దక్కాయి. సెమీ ఫైనల్ వరకు వచ్చిన దక్షిణాఫ్రికాకు రూ.9.24 కోట్లు, ఇంగ్లండ్‌కు రూ.8.96 కోట్లు అందాయి.సూపర్ 8లో నిష్క్రమించిన వెస్టిండీస్‌కు రూ.4.95 కోట్లు, పాకిస్థాన్‌కు రూ.4.80 కోట్లు, జింబాబ్వేకు రూ.4.52 కోట్లు, శ్రీలంకకు రూ.4.39 కోట్లు అందాయి.లీగ్ స్టేజిలో నిష్క్రమించిన ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, ఆస్ట్రేలియా జట్లకు ఒక్కోదానికి రూ..2.85 కోట్ల చొప్పున అందాయి. స్కాట్లాండ్‌కు రూ.2.56 కోట్లు, ఐర్లాండ్‌కు రూ.2.50 కోట్లు వచ్చాయి. ఇటలీ, నెదర్లాండ్స్, యూఏఈ, నేపాల్ జట్లకు ఒక్కో దానికి రూ.2.35 కోట్లు, కెనడా, నమీబియా, ఒమన్ జట్లకు ఒక్కో దానికి రూ.2.06 కోట్ల చొప్పున పంపిణీ చేసినట్లు ఐసీసీ తెలిపింది. ఇదిలా ఉండగా, భారత జట్టుకు బీసీసీఐ రూ.131 కోట్ల భారీ నజరానాను ప్రకటించింది.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం



## నటి హన్సికకు విడాకులు.. రెండేళ్లకే ముగిసిన వివాహ బంధం

విడాకులు తీసుకున్న నటి హన్సిక మోత్వానీ, భర్త సోహైల్ ఖతురియా

వీరి విడాకులను అధికారికంగా మంజూరు చేసిన ముంబై ఫ్యామిలీ కోర్టు

2022 డిసెంబర్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన జంట

కొంతకాలంగా వీరు విడిపోతారంటూ వస్తున్న వార్తలు నిజమైన వైనం

ప్రముఖ సినీ నటి హన్సిక మోత్వానీ తన వైవాహిక బంధానికి ముగింపు పలికారు. వ్యాపారవేత్త సోహైల్ ఖతురియాతో ఆమె అధికారికంగా విడాకులు తీసుకున్నారు. కొంతకాలంగా వీరిద్దరూ విడిపోతున్నారంటూ వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ముంబైలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టు ఈ జంటకు విడాకులు మంజూరు చేసింది. దీంతో వారి రెండేళ్ల వివాహ బంధం ముగిసినట్లయింది. 2022 డిసెంబర్‌లో హన్సిక, సోహైల్ వివాహం రాజస్థాన్‌లో అత్యంత వైభవంగా జరిగింది. అయితే, పెళ్లయిన కొద్ది కాలానికే ఇరువురి మధ్య విభేదాలు తలెత్తాయని ప్రచారం మొదలైంది. సోషల్ మీడియా ఖాతాల నుంచి హన్సిక తన పెళ్లి ఫొటోలను తొలగించడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. 2024 జులై నుంచే వీరిద్దరూ వేర్వేరుగా ఉంటున్నట్లు సమాచారం. కలిసి జీవించడం సాధ్యం కాదని నిర్ణయించుకున్న తర్వాత హన్సిక–సోహైల్ పరస్పర అంగీకారంతో విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం తాజాగా విడాకులను ఖరారు చేసింది. కాగా, హన్సికను వివాహం చేసుకోవడానికి ముందే సోహైల్‌కు రింకీ బజాన్‌తో వివాహమై విడాకులు కావడం గమనార్హం. 'దేశముదురు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన హన్సిక, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'కంత్రి', 'మస్కా', 'కందిరీగ' వంటి పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి టాలీవుడ్‌లో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ ఆమె 50కి పైగా సినిమాల్లో నటించారు.

## కీరవాణి ఇంట పెళ్లి బాజాలు: కాలభైరవ మనసు గెలిచిన 'బలగం' బ్యూటీ?

టాలీవుడ్ లో పెళ్లి పీటలు ఎక్కబోతున్న మరో జంట

కాలభైరవ, కావ్య కళ్యాణ్ రామ్ పెళ్లి చేసుకోబోతున్నట్టు ఫిలిం నగర్ టాక్

ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ప్రేమ వివాహం

టాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు కీరవాణి కుటుంబంలో త్వరలోనే శుభకార్యం జరగబోతుందనే వార్త ఇప్పుడు ఫిలిం నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కీరవాణి కుమారుడు, తన గాత్రంతోనూ, సంగీతంతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కాలభైరవ త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సమాచారం. అయితే, ఆయన పెళ్లాడబోయే అమ్మాయి మరెవరో కాదు... టాలీవుడ్ యువ నటి కావ్య కళ్యాణ్ రామ్ అని తెలుస్తోంది. వీరిద్దరి మధ్య కొంతకాలంగా సాగుతున్న పరిచయం కాస్తా ప్రేమగా మారిందని, ఇప్పుడు ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలు ఎక్కేందుకు సిద్ధమైనట్లు ఫిలిం నగర్ టాక్. కాలభైరవ 'కార్తికేయ 2' వంటి చిత్రాలతో మ్యూజిక్ డైరెక్టర్‌గా తన సత్తా చాటగా, కావ్య కళ్యాణ్ రామ్ చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టి 'మసూద', 'బలగం' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలతో హీరోయిన్‌గా మంచి క్రేజ్ సంపాదించుకుంది. ప్రస్తుతం రెండు కుటుంబాల్లో వివాహ వేడుకలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, ముహూర్తాలు ఖరారైన తర్వాత సోషల్ మీడియా వేదికగా అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సన్నిహిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. మెగా, అక్కినేని కుటుంబాల వివాహ వేడుకల సందడి తర్వాత, ఇప్పుడు కీరవాణి ఇంట జరగబోయే ఈ వేడుకపై సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.



## కుంభమేళా సెన్సేషన్ మోనాలిసా ప్రేమ పోరాటం: రక్షణ కోరుతూ పోలీసుల చెంతకు!

మహా కుంభమేళాలో పూసలు అమ్ముకుంటూ రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్‌గా మారిన మోనాలిసా భోంస్లే మళ్లీ వార్తల్లో నిలిచింది. తన ప్రేమ వివాహానికి రక్షణ కల్పించాలంటూ ఆమె తిరువనంతపురంలోని తంపనూర్ పోలీసులను ఆశ్రయించింది. ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైన మహారాష్ట్రకు చెందిన ఫర్మాన్ ఖాన్‌తో గత ఏడాదిన్నరగా ఆమె ప్రేమలో ఉంది. అయితే, ఈ బంధానికి మోనాలిసా తల్లిదండ్రులు అంగీకరించకపోవడమే కాకుండా, తండ్రి విజయ్ సింగ్ భోంస్లే తనకు నచ్చిన వ్యక్తితో వివాహం చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. తన ప్రియ్నుడితో కలిసి ఆమె పోలీస్ స్టేషన్ కు వెళ్లింది. కుంభమేళాలో తన అందంతో మెప్పించిన మోనాలిసాకు సినిమా అవకాశాలు క్యూ కట్టాయి. 'ది డైరీ ఆఫ్ మణిపూర్', మలయాళ చిత్రం 'నాగమ్మ'తో పాటు తెలుగులో 'లైఫ్' అనే చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. వృత్తిపరంగా ఎదుగుతున్నా, వ్యక్తిగత జీవితంలో ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఆమె పోలీసుల జోక్యం కోరింది. దీనిపై స్పందించిన పోలీసులు.. ఇది కేవలం బలవంతపు వివాహ ప్రతిపాదనకు సంబంధించిన అంశమని, ఇంకా కేసు నమోదు చేయలేదని వెల్లడించారు. గ్లామర్ ప్రపంచంలో మెరుస్తున్న ఈ కుంభమేళా సుందరి తన ప్రేమను గెలిపించుకుంటుందో లేదో వేచి చూడాలి.








EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com